విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

సుకుమార్ రెడ్డి ప్రయత్నాలతో తెలుగు తమ్ముళ్లలో ఆందోళన

- టీడీపీ పెద్దల ఆశీర్వాదం కోసం ఎదురు చూపు

విశాలాంధ్ర - కావలి : వైసీపీ అధికారంలో ఉండగా బెదిరింపులు, దందాలు, గ్రావెల్ మాఫియా, ఇతర సెటిల్ మెంట్లతో ప్రతిపక్ష పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురి చేసిన కావలి మాజీ ఏఎంసి చైర్మన్, వైసీపీ బహిష్కృత నేత మన్నెమాల సుకుమార్ రెడ్డి టిడిపిలో చేరాలని చేస్తున్న ప్రయత్నాలు తెలుగు తమ్ముళ్లలో ఆందోళన కలిగిస్తున్నాయి. షాడో ఎమ్మెల్యేగా సుకుమార్ రెడ్డి నియోజకవర్గంలో టిడిపి నాయకులపై నమోదు చేయించిన అక్రమ కేసులు, దాడులు, బలవంత పార్టీ మార్పిడులను వారు జీర్ణించుకో లేకున్నారు. అన్నీ తానై పార్టీలో ఆధిపత్యం ప్రదర్శించి అధికారులను వశపరచుకొని చేసిన అక్రమాలు, దారుణాలను గుర్తుకు తెచ్చుకొని నాయకులు ఆందోళన పడు తున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బెంగుళూరు లోని తన వ్యాపార కార్యకలాపాలతో బిజీగా ఉంటూ, సు కుమార్ రెడ్డి కి పగ్గాలు అప్పగిచ్చడంతో నియోజకవర్గంలో షాడో ఎమ్మెల్యేగా ఆయన చెలరేగి పోయారు. నోరు మెదిపితే కేసు, వార్త రాస్తే బెదిరింపు, స్థలం ఇవ్వకుంటే కబ్జా చేస్తూ నియోజక వర్గంలో నాయకులను, జర్నలిస్టులను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. వైసీపీలో ఎమ్మెల్సీ సీటుకు, ఎమ్మెల్యే సీటుకు ఆశిస్తున్నట్లు గ్రహించిన స్థానిక ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, సుకుమార్ రెడ్డి చేసిన దందాలు, మైనింగ్, ఇతర విషయాలపై అధిష్టానానికి పిర్యాదు చేసి పార్టీ నుండి బహిష్కరణకు గురయ్యేలా సఫలీ కృతులయ్యారు. ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి పై ఎలాగైనా పంతం నెగ్గించుకోవాలనే తలంపుతో సుకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే గా పోటీ చేయాలని ఇప్పుడు టిడిపి పెద్దల ఆశీస్సుల కోసం ఎదురు చూస్తున్నారు. తన వెంటే వైసిపి క్యాడర్ ఉందంటూ, నియోజకవర్గంలో ప్రజల మద్దతు తనకు ఉందంటూ గత కొద్ది రోజులుగా సుకుమార్ రెడ్డి హైదరాబాద్ లో టిడిపి పెద్దలను కలుస్తూ, ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని, దానికి తగిన సమస్త వనరులు సమకూరుస్తానని అధిష్టానానికి తెలపడం తెలుగు తమ్ముళ్లను కలవరపాటుకు గురి చేస్తుంది. సుకుమార్ రెడ్డి బెదిరింపులతో టిడిపి నుండి వైసీపీలోకి బలవంతంగా పార్టీ మారిన నాయకులు టిడిపి వైపు చూస్తున్న తరుణంలో సుకుమార్ రెడ్డి టిడిపిలోకి రానున్నారన్న సమాచారం వారిని ఉలికిపాటుకి గురి చేస్తోంది. ఎన్ని బెదిరింపులకు పాల్పడినా, పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పు డు పార్టీకి అండగా నిలిచిన నాయకులు సుకుమార్ రెడ్డి సస్పెండ్ తో సంతో షంలో ఉన్నారు. ఆయన టిడిపిలో చేరితే తమ భవిష్యత్తు ప్రశ్నార్ధకం అవుతుందని, నాయకులను, పార్టీ ని ఇబ్బంది పెట్టిన వాడితో ఎలా పని చేయడం అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ మరి కొద్ది రోజుల్లో కావలి నియోజక వర్గ ముఖ చిత్రం మారనుండటం తథ్యం అని ప్రజలు చర్చించు కుంటున్నారు.

మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్న కోఆర్డినేటర్లపై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్ షరీఫ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లా వ్యాప్తంగా ఓపెన్ స్కూల్ పరీక్షలు జరు గు తున్న సంద ర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్‌షరీఫ్ మాట్లాడు తూ ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్, పరీక్షలలో మాస్ కాపీయింగ్‌ని అరికట్టండి..జిల్లాలోని వివిధ సెంటర్లలో ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ సంబంధించి పరీక్షల నిర్వహిసు ్తన్నారని, అయితే ఈ పరీక్షకు ఎటువంటి ప్రభుత్వ నిబంధన లేకుండా ఇచ్చుకో చూసుకో.. రాసుకో అనే విధంగా విచ్చలవిడిగా మాస్ కాపీ జరిపించి వేలాది రూపాయలకు అమ్ముడు పోతున్నా రన్నారు. పరీక్షలు నిర్వహించే చీఫ్ ఆఫీసర్ కోఆర్డినేటర్లతో కుమ్మక్కయి విచ్చల విడిగా మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్నారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని, ఎటువంటి ప్రభుత్వం నిబంధన లు పాటించటం, అటువంటి పరీక్షల విభాగం చీఫ్ ఆఫీసర్ కోఆర్డినేటర్ల పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా కోరుతున్నామన్నారు.

కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన పూలే

విశాలాంధ్ర - కావలి: కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పూలే పోరాడారని తెలుగుదేశం నేతలు పేర్కొన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా టీడిపి ఆధ్వర్యంలో పట్టణంలోని పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ పూలే ఆ కాలంలో వితంతు పునర్వివాహాల గురించి ప్రజల్లో ఎంతో చైతన్యం తీసుకొచ్చారన్నారు. కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారన్నారు. సమాజం కోసం ఎన్నో మంచి పనులు చేసిన జ్యోతిరావ్ పూలే నేటి సమాజానికి ఆదర్శప్రాయమని, తెలుగుదేశం పార్టీ వారి ఆశయాలను కొనసాగిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, పొట్లూరి శ్రీనివాసులు, ఉప్పుటూరి బలగురుస్వామి, యేగూరి చంద్రశేఖర్, కాకి ప్రసాద్, బొట్లగుంట శ్రీహరి నాయుడు, మండవ వెంకట్రావు, ద్రోణాదుల వాసంతి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్య ఆవశ్యకత గుర్తించిన మహోన్నత వ్యక్తి పూలే

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: విద్య ఆవశ్య కత గుర్తించి బడుగు బలహీన వర్గాలకు విద్యను బోధించిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అనే ఏపీ బీసీ అడ్వకేట్స్ అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి నక్కల నాగరాజు యాదవ్ కొనియాడారు. నెల్లూరులోని జిల్లా కోర్టు ప్రాంగణంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఏపీ బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్య ఆవశ్యకత గురించి పరిత పించిన జ్యోతిరావు పూలే దంపతుల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క శీనయ్య సాగర్, యువ న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య, పలువురు జూనియర్ సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

సంవత్సరంలో అన్ని రంగాల్లో అభివృద్ధి

- వైసిపి నాయకులు ఏడెం

విశాలాంధ్ర- మనుబోలు: మంత్రి పదవి చేపట్టిన రాష్ట్ర వ్యవసాయ , సహకార, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ శాఖామంత్రిగా కాకాని గోవర్ధన్ రెడ్డి బాధ్యతలు చేపట్టి సంవత్సరం కాలం సందర్భంగా ఆయన తన శాఖల పరిధిలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించారని వైసిపి సీనియర్ నాయకులు ఎడెం మల్లికార్జున్ రెడ్డి మంత్రి సేవలను అభినందించారు. మంగళవారం నాయకులు ఎడెం మల్లికార్జున్ రెడ్డి మంత్రిని కలిసిన సందర్భంగా విశాలాంధ్ర విలేకరులతో మాట్లాడుతూ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు చేపట్టి రైతులకు అన్ని విధాల సహకారాన్ని అందించారన్నారు. గతంలో ధాన్యానికి ధర లేక రైతులు ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం కాకాని గోవర్ధన్ రెడ్డి మంత్రి పదవి చేపట్టాక పుట్టిధాన్యం ధర 17 వేల రూపాయలు నుండి 20 వేల రూపాయల వరకు అమ్ముతుందని అందువల్ల రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. సహకార రంగంలో కూడా సంస్కరణలు ప్రవేశపెట్టి 25 పైసలకే సహకార బ్యాంకుల ద్వారా వడ్డీకి రుణాలు ఇప్పించిన ఘనత ఆయనదేనన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో కూడా ఆయన రైతులకు వ్యవసాయ ఆదాయమే కాకుండా ఇంటి వద్ద కూడా మహిళలు సొంతంగా యూనిట్లను పెట్టుకుని తమ సంపాదనను మెరుగు పరుచుకునే యంత్రాలను కూడా ఇవ్వడం జరిగిందన్నారు. మత్స్య కార్యతర ప్యాకేజీని కూడా మంజూరు చేయించి ప్రతి ఒక్కరికి పంపిణీ చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. 2024 ఎలక్షన్లో సర్వే సర్వేపల్లి నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీతో శాసనసభ్యులు లై మళ్లీ మంత్రి పదవి చేపట్టాలని మన స్ఫూర్తిగా ఆ భగవంతుని కోరు కుం టున్నామన్నారు.

రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ మంత్రి పదవికి ఏడాది పూర్తి

-వైసీపీ నాయకుల సంబరాలు

విశాలాంధ్ర -మనుబోలు: రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసిం గ్ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి మంత్రి పదవి వచ్చి నేటికి ఏడాది పూర్తయిందని మనుబోలు మండల వైసీపీ కన్వీనర్ బొమ్మ రెడ్డి హరి గోపాల్ రెడ్డి తెలిపారు. ఏడాది పూర్తయిన శుభ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర మంత్రి గోవర్ధన్ రెడ్డి గురించి మీడియాతో ముచ్చటించారు. రాష్ట్ర నెట్ కాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్ రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గురించి గొప్పగా చెప్పారు. ముగ్గురు ఏం మాట్లాడారో మీరే చూడండి. సందర్భంగా మంగళవారం ఉదయం సచివాలయం దగ్గర కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు తేడా లేకుండా కేక్ తిని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చే రెడ్డి పట్టాభిరామిరెడ్డి, ఏడేం మల్లికార్జున్ రెడ్డి హై స్కూల్ కమిటీ సభ్యులు అన్నమాల ప్రభాకర్ రెడ్డి, పిడుగురుపాలెం వైసీపీ నాయకులు కలిచేటి జయశేఖర్ రెడ్డి, కోదండరాంపురం వైసీపీ నేత దువ్వూరు సుధాకర్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ గుంజి రమేష్, వాలంటీరు గిరి పాల్గొన్నారు.

విద్యుత్ భవన్‌లో జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి సందర్భంగా నెల్లూరు విద్యుత్ భవన్ లో జిల్లా సూపరింటెండింగ్ ఇంజ నీర్ బి.వెంకట సుబ్బయ్య జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ దేశంలో అసమానతలు, సామా జిక రుగ్మతలు రూపుమాపేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే చివరి శ్వాస వరకు పనిచేశారని కొనియాడారు. మహిళలకు విద్యను అందిం చేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే తన సతీమణి సావిత్రిబాయి పూలే ద్వారా విశేషమైన కృషి చేశారని తెలిపారు. బడుగు,బలహీనవర్గాలు అన్ని రంగాలలో ముందుకు రావాలని, అందరు బాగా చదువుకుని మంచి స్థాయి కి ఎదగాలని జ్యోతి రావుపూలే ఆలోచన చేశారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ బి.బాలచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మన్నెపల్లి శ్రీధర్ ,పర్సనల్ ఆఫీసర్ శేఖర్ బాబు, అధికారులు, సిబ్బంది, ట్రేడ్ యూనియన్,వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మనుబోలు: మహా త్మా జ్యోతి రావు పూలే 196 వ జయంతి సందర్భంగా మనుబో లు మండల పరిషత్ కార్యాలయంలో జ్యోతి రావు పూలే చిత్ర పటానికి ఎంపీ పీ వజ్రమ్మ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రమణ, సూపరింటెండెంట్ రవి కుమార్, ఎ‌ఓ వెంకటేశ్వర్లు , జూనియర్ అసిస్టెంట్ హరి రెడ్డి , మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల తాజా కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీ నారాయణ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు బాలకోటమ్మ ఆర్ ఐ శివ ప్రసాద్ శ్రీనివాస్ వీఆర్వోలు నాగార్జున రెడ్డి, శ్రీనివాసులు ,మురళి, అఖిల్ ,భగవాన్, భక్తవత్సల రెడ్డి , బుజ్జయ్య, నాగేశ్వరరావు ,మండల సర్వేరు గోపికృష్ణ ,సచివాల సర్వేర్లు మధు, శివ, వంశీ, మండల కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీ అంబేద్కర్ కూడలి వద్ద మంగళ వారం మహాత్మా జ్యోతిరావు పూలే196వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ వైద్యుడు డాక్టర్ కొర్రచంద్రశేఖర్ మా ట్లాడుతూ ప్రపంచంలో ఆత్మీయత, అనురాగాలు లేకుండా పోవ డానికి, విధ్వంసకర కల్లోలాలు ఏర్పడడానికి కులవివక్షత, నిరక్ష రాస్యత కారణమని, పూలే భావించాడని చదువుతోనే అందరికీ సమానత్వం వస్తుందని మగవారి కంటే మహిళ చదువుకుంటే సమాజంలో మార్పు వస్తుందన్న పూలే అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయ కులు బత్తల రవిచంద్ర శెట్టిపల్లిమల్లి కుందుర్తిశ్రీనివాసులు మిట్ట మురళి మిట్ట అశోక్, షేక్ నూరుద్దీన్ గడ్డం, రమేష్, వీరంబొట్లు పాల్గొన్నారు.

సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త పూలే

విశాలాంధ్ర - కావలి : సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త పూలే అని బిజెపి కావలి పట్టణ అధ్యక్షుడు కుట్టు బోయిన బ్రహ్మానందం అన్నారు. దళిత అభ్యున్నతి, మహిళా సాధికారత, సామాజిక అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం తన జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించాడని, అందువలనే స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడన్నారు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడన్నారు. 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడన్నారు. సమాజం కోసం నిత్యం పోరాడిన పూలే ఆశయాలను ఆదర్శంగా నడుచుకోవాలని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జ్యోతిరావు పూలే ఆశయాలను అనుగుణంగా నడుచుకుంటూ అట్టడుగు వర్గాలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింత రంగారెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు లక్కరాజు భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, పట్టణ కార్యదర్శి సుందరశెట్టి సుజి, మాజీ పట్టణ అధ్యక్షులు బెల్లంకొండ మాల్యాద్రి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూనూరు మాధవి రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ మర్రిబోయిన అనిత, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చు లక్ష్మి ప్రసన్న, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి, మంద శ్రీనివాసులు, కేతిరెడ్డి విష్ణుతేజ రెడ్డి, కామినేని ఉదయలక్ష్మి, తూమాటి తిరుపతి స్వామి, కటకం మనోజ్ కుమార్, కూరాకుల సవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

అంటరానితన నిర్మూలనకు పూలే కృషి అమోఘం

విశాలాంధ్ర - కావలి: సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త, తొలి ఉద్యమకారుడు అయిన జ్యోతిరావు గోవిందరావు పూలే అంటారనితన నిర్మూలనకు విశేష కృషి చేశాడని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. మంగళవారం పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పొబ్బ సాయి విటల్, నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమల శెట్టి సుధీర్, సీనియర్ నాయకులు గుంటుపల్లి కృష్ణయ్య, పట్టణ ఉపాధ్యక్షులు నాగార్జున, ఐటీ విభాగం అధ్యక్షులు బాలు, పట్టణ కార్యదర్శి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు పేకాట రాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని తుఫాన్ నగర్ సమీపంలోని బీరువాల ఫ్యాక్టరీ వెనుక వైపు చెట్ల మధ్య పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను కావలి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు మంగళవారం పట్టు కున్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సిబ్బంది ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న తుఫాన్ నగర్ కు చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి రూ.2,900 నగదును, 3 సెల్ ఫోన్లు, 2 సెట్ల పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి తదుపరి చర్య కొరకు కావలి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీధర్, రఘు, గురవయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ చేసిన డిఎల్‌డివో

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం ముంగమూరు గ్రామ సచివా లయాన్ని కావలి డివిజన్ లెవెల్ డెవల ప్మెంట్ ఆఫీసర్ ఎస్ కనక దుర్గభవాని మంగళ వారం తనిఖీ చేశారు. సచివా లయంలో ప్రజలకు అంది స్తున్న ఈ- సర్వీసులు, కళ్యాణమస్తు, ఆధార్ నమోదు కార్యక్రమాల తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది హాజరు, సమ దుస్తుల వినియోగం, తదితర అంశాలను పరిశీలించిన ఆమె ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు నాణ్యమైన సత్వర సేవలు అందించాలని విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని సచివా లయ సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల విస్తరణ అధికారి శ్రీదేవి ఉన్నారు.

జ్యోతిబా పూలేకు ఘన నివాళులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహాత్మ జ్యోతిరావు పూలే జయం తిని పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన భవన ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ సామాజిక తత్వ వేత్త, ఉద్యమ కారుడైన జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో సతారా జిల్లాలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారని తెలిపారు. స్త్రీలకు ఆత్మస్థైర్యాన్ని కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మొదటి మహిళా విద్యా పాఠశాలను ప్రారంభించి, సమాజంలో మహిళల అభ్యున్నతికి కృషి చేశారని, కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురి అవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆయన అండగా నిలిచాడని పేర్కొన్నారు.

రాపూరులో 'మానమ్మకం నువ్వే జగన్'

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పట్టణంలో జరుగు తున్న మా నమ్మ కం నువ్వే జగన్ కార్య క్రమంలో మంగళవారం జరిగిన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వెంక టగిరి నియోజకవర్గ సమన్వ యకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, రాపూరు స్థానికులు నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి మెరిగ మురళీధర్ ఆదేశాల మేరకు రాపూరు మండ లంలోని రాపూరు పంచాయతీ సచివాలయం1 పరిధి లోని లక్ష్మీపురం లో, పాపకన్ను బాబాయి అబ్బాయిలు, వైసిపి రాష్ట్ర వ్యవసాయ సంఘం కార్యదర్శి రాపూరు స్థానికులు పట్టాభిరామిరెడ్డిల పర్యవేక్షణ మండల వ్యవసాయ మార్కె టింగ్ కమిటీ వైస్ చైర్మన్ గంగి శెట్టి వేంకటేశ్వర్లు, సచివాల యం-1 కన్వీనర్లు మాదమాల పిచ్చిరెడ్డి, దమ్మాయి రమణయ్య, వైసీపీ మండల నాయకులు ఏటూరు మొరళీ మోహ న్ రెడ్డి, మూరంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,నాగ ప్రకాష్ రెడ్డి, యువ నాయకులు యనమల లోకేష ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం విశేష ప్రజాదరణ మధ్య నిర్వహించారు.

పార్కిన్సన్స్ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎక్కువగా 60ఏళ్లు పైబడిన వారిలో పార్కిన్సన్స్ వ్యాధిఈ వ్యాధికి పూర్తి స్థాయిలో నివారణలేదు..చేతలు వణకడం, నడక స్పీడు తగ్గడం, మాటతడబాటు ఈ వ్యాధి లక్షణాలు..పార్కిన్సన్స్ వ్యాధి గురించి ఆసక్తిక అంశాలు అపోలో డాక్టర్ బిందుమీనన్ వెల్లడించారు. నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో పార్కిన్సన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ బిందు మీనన్ విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు.. పార్కిన్సన్స్ వ్యాధి అనేది మెదడుకు సంబంధించిన వ్యాధి అని తెలిపారు. చేతులు వణుకు, నడక మారడం, మాట తడబటం వంటి ఈ వ్యాధి లక్షణాలని తెలిపారు. ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరి సంక్రమించదని తెలిపారు. ముఖ్యంగా 60ఏళ్లు పైబడిన వారిలో ఈ పార్కిన్సన్స్ వ్యాధి ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. ఎటువంటి కారణాలు లేకుండానే ఈవ్యాధి వస్తుందని, ఈ పార్కిన్సన్స్ ఎందుకు వస్తుందనే దానిపై పరిశోధనలు జరుగుతు న్నాయన్నారు. జన్యుపరంగా ఇది కేవలం 5శాతం వరకు మాత్రమే సంక్రమిస్తుందని చెప్పారు. మెదడులో డోపమైన్ ఉత్పత్తి లేకపోవడం ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు గుర్తించిన తరువాత న్యూరాలజిస్టును సంప్రదిస్తే వారు పరీక్షించి, ఇది పార్కిన్సన్స్ కాదా అని నిర్ధారిస్తారని,అదేవిధంగా మెదడుకు స్కాన్ తీసి ఇతర సబంధిత రుగ్మతలు ఏమైనా ఉన్నాయా? అని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. పార్కిన్సన్స్ ప్రాణాం త కం కాదని, దీనికి మంచి చికిత్స విధానాలు అందుబాటు లో ఉన్నాయని డాక్టర్ బిందు మీనన్ స్పష్టం చేశారు. ఈ వ్యాధిని త్వరగా గుర్తించగలిగితే చికిత్స విధానం సుల వవు తుందని చెప్పారు. పార్కిన్స న్స్ వ్యాధిని నియంత్రణ చేయవచ్చు ని, అయితే పూర్తి నయం చేయడం సాధ్యం కాదని అన్నారు. డాక్టర్ సూచించిన మందులతోపాటూ ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, యోగా, కౌన్సెలింగ్, కాగ్నిటివ్ రిహాబిలిటేషన్, డ్యాన్స్ థెరపీ వంటివి పార్కిన్సన్స్ వ్యాధి నియంత్రణకు ఉత్తమ చికిత్సలుగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కావున ఈ పార్కిన్సన్స్ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరమని, ముఖ్యంగా 60ఏళ్లు పైబడిన వారు ఈ లక్షణాలు ఉంటే న్యూరాలజిస్టును సంప్రదించడం మంచిదని సూచించారు. సమాజంలో ఈ వ్యాధిపట్ల ఉన్న ప్రచారాలు అపోహలని స్పష్టం చేశారు.

విశాలాంధ్ర-రాపూరు: గోనుపల్లి పాఠశాలలో మహాత్మా జ్యోతిరా వు పూలే 197వ జయంతి వేడుకలు జరుపు కున్నామని పాఠశాల ప్రధానో పాధ్యా యు లు ఆచార్య నాగేంద్ర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా గడ్డం మోహన్ రావు ,ప్రధానో పాధ్యా యు లు, ఎంపియుపిఎస్, తెగచెర్ల , విశిష్ట అతిథిగా హెబ్సిభా, ఎంఎల్ హెచ్ ఓ,(గోనుపల్లి సచివాలయం) పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యా యులు నరేంద్ర (సైన్స్), పరందామయ్య (సోషల్),కుమారి లక్ష్మీ విజయ ఉపన్యసించారు. ఈ కార్య క్రమం లో విజయలక్ష్మీ (హిందీ),రాజేశ్వ రి(తెలుగు), భాగ్యలక్ష్మి(జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత), ప్రభావతి , ప్రసాద్, కోటేశ్వరరావు (తెలుగు), తెగచెర్ల ఉపాధ్యాయులు పాల్గొ న్నారు. ఉపాధ్యాయేతర సిబ్బంది లక్ష్మీ శంకరమ్మ (ఎండిఎం) ఆదిలక్ష్మి(ఆయా), నరసింహులు (వాచ్మెన్) హాజర య్యారు. విద్యార్థులు జ్యోతిరావు పూలే పటానికి పుష్పాంజలి ఘటించి, జయంతికి నీరాజనాలు పలికారు.

కాంగ్రెస్ బలోపేతానికి నెల్లూరు పార్లమెంటు పరిధిలో సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా పార్లమెంటు పరిధిలోని అన్నీ నియోజకవర్గాల్లో విజయవంతంగా ముగిసిన ముఖ్య నేతల సమీక్ష సమావేశాలు.రాష్ట్ర కాంగ్రెస్ బలోపేతానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్, నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు ముఖ్య అతిథిగా నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం స్థానిక ఇందిరాభవన్లో నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గాల్లో డివిజన్ స్థాయి ముఖ్య నేతలతో కార్యకర్తలతో విజయవంతంగా సమీక్ష సమావేశం జరిగిన అనంతరం మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి గ్రామ మండల స్థాయి నాయకులతో సమీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు షేక్.మస్తాన్ వలీ మాట్లాడుతూ దేశంలో భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రజాస్వా మ్యంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు పెట్టడం మోడీకి ఆదానీకి మధ్య ఉన్న ఆర్థిక సంబంధాల గురించి దేశ ప్రజలకు తెలపాలని ప్రశ్నించినందుకు రాహుల్ గాంధీ లోకసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం నరేంద్రమోడీ నియంతృత్వ పోకడకు నిదర్శనాలని దుయ్య బట్టారు. రాహుల్ గాంధీని వేధింపులకు గురిచేయడం సిగ్గుచేటని ఇలాంటి ఉడత బెదిరింపులకు తాటాకు చప్పుళ్లకు బెదిరే కుటుంబం కాదని భవిష్యత్తు రాజకీయాల్లో కేవలం కాంగ్రెస్ సొంతమని ప్రజలు బీజేపీ నరేంద్రమోడీకి చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా పాపం కేసుల దెబ్బ బీజేపీ చేతిలో కీలుబొమ్మలా మారిపోయాదని కనీసం ఉద్యోగులకు జీతాలను కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో దిగజారిపోయాడని బటన్లు నొక్కడం తప్ప రాష్ట్రానికి చేసిందేమీ లేదని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి ఇద్దరూ బీజేపీ మానసపుత్రులే తప్ప ప్రజల కోసం వాళ్ళ అభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తులు కారని తెలిపారు.దేశంలోని అన్నీ రాష్ట్రాల్లోని ప్రతిపక్ష అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజాలు రాహుల్ గాంధీకి మద్దతుగా నిలిస్తే కనీసం చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ ఒక్క మాట కూడా మాట్లాడక పోవడమే నిదర్శన మని తెలిపారు. గ్యాసు, డీజిలు, పెట్రో లు, వంట నూనె, తదితర నిత్యా వసర వస్తువుల ధరలు పెంచడం తప్ప దేశ ప్రజలకు నరేంద్రమోడీ బీజేపీ ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించిన మస్తాన్ వలీ అన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజలకు అందు బాటులో సంక్షేమం ధరల నియంత్రణ వున్నప్పుడు గొప్పలు చెప్పుకునే బీజేపీ రాష్ట్రాల్లో అలాగే వైసీపీ ప్రభుత్వంలో ఎందుకు ధరల నియంత్రణ అదుపు చేయడం సాధ్య పడలేదని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్, నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చేవూరు. దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి చేసింది ప్రత్యేకించి నెల్లూరు జిల్లాలో మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందిం చడం కోసం ఆసుపత్రులు,రాజీవ్ ఆరోగ్యశ్రీ,భావి భారత పౌరుల వికాసానికి విశ్వవి ద్యాలయాలు, స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, విదేశీ విద్య, తాగు సాగు భారీ నీటి ప్రాజెక్టుల నిర్మాణం, పారిశ్రామిక కట్టడాలు, తదితర పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజల్లో బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. గడప గడపకు వెళ్లి ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి తెలుసుకొని ప్రజలకు భరోసాను అందించేలా కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో పటిష్టపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శులు దొడ్డంరెడ్డి. రాంభూపాల్ రెడ్డి,పగడాల. రంగస్వామి, నగరరూరల్ ఇన్చార్జీలు షేక్. ఫయాజ్, ఉడతా వెంకట్రావు, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏటూరు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కొండా.అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పప్పూరి.గణేష్ బాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నం.లత,మైనార్టీ అధ్యక్షుడు షేక్.అల్లావుద్దీన్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: మహాత్మ జ్యోతిరావుపూలే 197 వ జయంతి సందర్భం గా, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జ యంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక వేదాయ పాలెంలోని ఆ సంఘం స్టూడెంట్ ఫెడరేషన్ కార్యాలయంలో పూలే దంపతుల విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య, సంఘ నాయకులు ఓ. మాధవరావు, ఆర్.మనోహర్, కే.వెంకట్రావు, డి.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

సమన్వయంతో సమగ్ర అభివృద్ధి చేపట్టాలి: ఎంపిపి

విశాలాంధ్ర-రాపూరు: అధికారులు, ప్రజాప్రతి నిధులతో కలసి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాపూరు మండల ప్రజా పరిషత్ తాత్కాలిక అధ్యక్షురాలు కుమ్మరిగుంట ప్రసన్న పేర్కొన్నారు. మంగళవారం రాపూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశ హాలు లో మండల అభివృద్ధి అధికారి వీరరాజు అధ్యక్షతన జరిగిన స ర్వసభ్య సమావేశంలో మండ లంలోని వివిధ శాఖల అధికా రులు తమ శాఖకు చెందిన నివేదికలను చదివి వినిపించా రు. అనంతరం ఎంపీపీ ప్రసన్న మాట్లాడుతూ గ్రామాల్లో సచి వాలయాల పరిధిలో అభివృద్ధి పనులు మంజూరై ఉన్నాయని, వాటిని అధికారులు ఆయా గ్రా మా ల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో సమన్వయం చేసు కుని త్వరితగతిన పూర్తి చేయా లని కోరారు ముందుగా ఎంపీపీ చెన్ను బాలకృష్ణ రెడ్డి మృతి చెం దడంతోసమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించా రు.అనంతరం వైస్ ఎంపీపీ కుమ్మరిగుంట ప్రసన్నతాత్కా లిక ఎంపీపీగా ఎన్నుకున్నారు. అనంతరం ఆమె బాధ్యతలు స్వీకరించారు. పలుశాఖలకు చెందిన అధికారులు తమ పరిధిలోని సమస్యలను త్వరితగతిన తీర్చాలని వివక్షత చూడకుండా ప్రజలకు మేలు చేయాలని తెలి పారు.మండల అభివృద్ధి కోసం స్వర్గీయ చెన్ను బాలకృష్ణారెడి జ్ఞాపకార్థం ఎం.సి. ఫౌండేషన్ తరుపున కేంద్ర జిల్లా సహకార బ్యాంక్ మాజీ చైర్మన్, ఉదయగి రి వైఎస్ఆర్ సిపి సమన్వయ కర్త మెట్టుకూరు ధనంజెయరెడ్డి రూ 50లక్షలు విరాళంగా చెక్కు ను అందజెసారు.సమావే శంలో జడ్పీ వైస్ చైర్మన్ చిగురుపాటి ప్రసన్న,వ్యవసాయ సలహా మం డలి చైర్మన్ నెల్లూరు రవీంద్ర రె డ్డి,పెంచలకోన దేవస్థానపాలక వర్గ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి,సొసైటీ అధ్యక్షుడుచెన్ను భాస్కర్ రెడ్డి,తహశీల్దార్ సుభా షిణి,మండల కో ఆప్షన్ సభ్య లు సయిద్ సాయిద్, మండలం లోని సర్పంచు లు,ఎంపీటీసీ సభ్యులు మండ ల వైఎస్ఆర్ సిపి నాయకులు నాయకులు శ్రీకి రెడ్డి రాఘవ రెడ్డి చారిటబు ల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి, దుగ్గిరెడ్డి నరసింహరెడ్డి, డి.ఎల్ నారాయ ణరెడ్డి,నల్లవడ్ల వేంకట రమణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

విశాలాంధ్ర- కలువాయి : ఈరోజు నుకనపల్లి మెయిన్ నూకనపల్లి ఎస్సి, తెలుగు రాయపురం ప్రాథమికోన్నత, తెలుగు రాయపురంప్రాథమిక పాఠశాల(ఎస్సి) తదితర పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి ఎం బాలకృష్ణా రెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలు, ప్రగతిని పరిశీలించి త్వరలో జరగబోవు ఎస్ఏ -2 పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులు చేయాలని ఐదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం రాగిజావ కార్యక్రమం, మధ్యాహ్నం భోజనం కార్యక్రమాన్ని పరిశీలించారు. రివాల్వింగ్ ఫండ్ విడుదలైన దృష్ట్యా మనబడి, నాడు నేడు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని పనుల పురోగతిపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వీరి వెంట సి ఆర్ పి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎంపీ వేమిరెడ్డి తో మంత్రి కాకాని కీలక భేటీ
సుమారు 15 నిమిషాల పాటు చర్చలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: రాజ్యసభ సభ్యులు వైసీపీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సుమారు 15 నిమిషాల పాటు జిల్లా రాజకీయాలను వివిధ అంశాలను చర్చించారు. మంత్రిగా కాకాని గోవర్ధన్ రెడ్డి ఏడాది పూర్తి చేసుకోవడంతో మంత్రికి వేమిరెడ్డి అభినందనలు తెలిపారు.

మెట్టాను అభినందించిన నాయకులు.. అధికారులు

విశాలాంధ్ర-ముత్తుకూరు:వైసిపి మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తాళ్లపూడిలోని ఆయన ఫామ్ హౌస్ కి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ప్రతిపక్ష పార్టీ అనేది లేకుండా చేసి, చిన్న, పెద్ద అనే తారతమేమి లేకుండా ప్రతి ఒక్కరినీ కలుపుకుని పోయి పార్టీ కార్యక్రమాలను చేపడుతున్న వ్యక్తి మెత్త విష్ణువర్ధన్ రెడ్డి అని పలువురు నాయకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరం సుగుణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, సర్పంచులు దువ్వూరు హారిక, అన్నా బత్తిన కృష్ణవేణి, బూదూరు లక్ష్మి, మస్తానమ్మ, పర్ల కొండప్రతాప్, ఆలపాక సీనయ్య, కావలి విజయ్ కుమార్, నాయకులు నెల్లూరు శివప్రసాద్, ముత్యం గౌడ్, రాగాల వెంకటేశ్వర్లు, గోవిందయ్య, కోదండ రామయ్య, కోదండ రామిరెడ్డి, దయాకర్ రెడ్డి, సీనయ్య, గోపాల్, హరి, సుధీర్, ఎండిఓ ప్రత్యూష, సూపరిండెంట్ లక్ష్మణరావు, కార్యాలయ సిబ్బంది, మండలంలోని అన్ని సచివాలయాల కన్వీనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొని విష్ణువర్ధన్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నివాళులు

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ వద్దనున్న జ్యోతిరావు పూలే విగ్రహానికి సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో రుగ్మతలను పారదోలేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే చివరి శ్వాస వరకు పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య మాదిగ మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పల్లాల శ్రీనివాసులు, జాలాది శ్రీనివాసులు, సాల్మన్ పాల్గొన్నారు.

సామాజిక విముక్తి ప్రదాత పూలే

విశాలాంధ్ర - కావలి: సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు సంఘ సంస్కర్త ఫులే 196 వ జయంతి సందర్భంగా కావలి ఆర్టీసీ బస్టాండ్ వద్ద పూలే విగ్రహానికి మంగళ వారం ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆరుమ్మూరు సుబ్రమ ణ్యం పూల మాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దేశంలో కులం పేరుతో తరతరలుగా అణచివేతకు గురవు తున్న బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి దేశంలో వివక్షకు వ్యతిరేకంగా కొట్లాది ప్రజానికం కోసం బడుగు వర్గాల ప్రజలు ఎన్నో రకాలుగా అణచివేతకు సమాజంలో ఇతరులు లాగా సమాన హక్కులు ఉండాలని అంటరానితనం కులవ్యవస్థ నిర్మూలన మహి శోర్దణకు అణగారిన స్త్రీలకు విద్య నిషేధమని ప్రవచించిన మనుస్మృతిని తిరస్కరించి మహిళలకు అండగా నిలచారు. సమాజంలో పురుషులు లాగే స్త్రీలకు స్వేచ్ఛగా జీవించే హక్కుందని స్త్రీల విద్య కోసం ఎంతో పాటు పడ్డారు. బానిసత్వపు సంస్కృతిని పూర్తిగా తరిమి కొట్టాలని వితంతువులైనా గర్భిణులకు అండగా నిలచి స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించారు. సమాజంలో పాతుకుపోయిన అరాచకాలను మూఢ నమ్మకాలను ఖండించారు. సమాజంలో వెనుకబడిన మహిళల అభ్యున్నతికి కోసం నిరంతరం సమసమాజ స్థాపనకు పరితపించిన పూలేకు మహత్మ బిరుదు అనే ఇచ్చారన్నారు.

ముత్తుకూరులో జగనన్న మా భవిష్యత్తు..

విశాలాంధ్ర-ముత్తుకూరు: 'జగనన్న మా భవిష్యత్తు..' కార్యక్రమం మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం జరిగింది. ఈపూర్లో జరిగిన కార్యక్రమం లో సర్పంచ్ అనంతరాజు సాయి శశిధర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని, తాము లబ్ధిదారుల ఇంటికి వెళ్ళినప్పుడు చెబుతున్నారన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రతినిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ తాము ప్రజలకు ఎలాంటి సేవలు అందించాలో అన్న విషయాలను నిరంతరం తెలియజేస్తున్నారని ఆయన తెలిపారు. మండల కన్వీనర్ మీటర్ విష్ణువర్ధన్ రెడ్డి నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెట్రంబాక నాగేశ్వరరావు, జనార్ధన్, వాలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

ఐదవ రోజు 'మా నమ్మకం నువ్వే జగన్...'

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: 'మా నమ్మకం నువ్వే జగన్ -జగనన్నే మా భవిష్యత్ ' కార్యక్రమం ఐదవ రోజు మంగళవారం కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆదేశాలతో వలేటివారిపాలెం మండ లం లోని నలదలపూరు గ్రామ సచివాలయం పరిధిలో సర్పంచ్ దువ్వూరి కృపమ్మ మాజీ సర్పంచ్ ఉన్నం వెంకటేశ్వర్లు, వైసీపీనాయకులు దువ్వూరి ప్రసాదు,అత్తోటి శ్రీనివాసులు తదితరులు విజయవంతం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వలంటీర్లు, గ్రామస్తులు ఇంటింటికి వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను పంపిణీ చేసి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను గురించి వివరించి ఇంటి యజమాని కోరిక మేరకు జగనన్న మొబైల్ స్టిక్కర్స్, డోర్ స్టిక్కర్స్ ను అంటించి 8296082960 అనే నెంబర్ కి మిస్డ్ కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే

- మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గొప్ప దార్శనికుడు, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని, ఆయన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సమాజానికి ఆదర్శంగా నిలిచిన జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు మనమంతా కలిసి పనిచేయడానికి పునరంకితం కావాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారని, ఈ క్రమంలోనే ఎస్సీ, ఎస్ టి, బీసీ, మైనార్టీ వర్గాల్లో అట్టడుగు కులాల్లోని వారిని గుర్తించి రాజకీయంగా గుర్తింపు కల్పించడంతోపాటు ఐదుగురికి ఉప ముఖ్యమంత్రి పదవులు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

ఇంచార్జీ జిల్లా కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు పాటుపడిన మహాత్మా జ్యోతి రావు పూలే లాంటి మహనీయుల అడుగు జాడల్లో నడుచుకుంటూ వారి ఆశయాలను ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబా పూలే చిత్ర పటానికి ఇంచార్జీ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు కారణభూతులైన మహాత్మా జ్యోతి బా పూలే లాంటి మహనీయుల సేవలను గుర్తించుకొని ప్రభుత్వం వీరి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటు న్నామన్నారు. ఎందరో మహనీయుల కృషి ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని, ఆనాడు సమాజంలో అనేక రుగ్మతలు, దురాచారాలు నెలకొన్న పరిస్థితులలో వాటిని రూపు మాపేందుకు మహాత్మా జ్యోతి బా పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల కృషీవలన సమసమాజ స్థాపన జరిగి నేడు సమాజంలో మార్పు వచ్చిందన్నారు. విద్యతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు జ్యోతిబా పూలే అని పేర్కొన్నారు. మహిళా అభ్యున్నతికి, బాలికా విద్యా వ్యాప్తికి వారు చేసిన కృషి స్ఫూర్తి దాయకమన్నారు. సమసమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతి బా పూలే అని, ఇలాంటి మహనీయులను గుర్తించు కొని వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాలను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనంద రిపై వుందని అన్నారు. నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అందరికీ సమానత్వం కావాలని పోరాడిన మహనీయులు మహాత్మా జ్యోతి బాపూలే అని, నేటి యువత వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు వెంకటయ్య, ఐటిడిఏ పిఓ డా. మందా రాణి, వివిధ బిసి సంఘాల నాయకులు బెజవాడ ఆదిశేషయ్య, లీలాకృష్ణ యాదవ్, శ్రీహరిరావు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థు లచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, మెప్మా పిడి రవీంద్ర, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ ఎస్.ఈ కృష్ణ మోహన్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి కనక దుర్గ భవాని, పశుసంవర్ధ క శాఖ జెడిమహేశ్వరుడు, బిసిసంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలంలో పలు పాఠశాలల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఎస్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు తెలిపారు. సమాజంలోని కుల పరమైన వివక్షతను అన్యాయాలను రూపుమాపేందుకు పూలే తన జీవితాన్ని ఘనంగా పెట్టిన మహాత్ముడని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: బలహీన వర్గాల బాంధవుడు, సమ సమాజ కృషి వలుడు, భవిష్యత్తు తరాల స్ఫూర్తి ప్రదాత , భారతదేశం తొలి సామాజిక విప్లవ కారుడు, సమా జం లోని కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని దారపోసిన మహాత్ముడు మహాత్మ జ్యోతిరావుపూలే ఆదర్శప్రాయుడని మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం అన్నారు. ఆయన జయంతి సందర్భంగా మండల కేంద్రమైన వలేటివారి పాలెం టిడిపి కార్యాలయంలో పూలే చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ రైతు ఉపాధ్యక్షుడు ఓలేటి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి గురజాల బెంజిమెన్, మండల తెలుగు యువత అధ్యక్షుడు బద్దిపూడి శిఖామణి, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్, కూడల భాస్కరరావు, ఎల్లంపల్లి భరత్, రఘురామయ్య, ప్రగడ మోహన్, మండల తెలుగు యువత కార్యదర్శి లింగాబత్తిన బాబురావు, ఎండ్లూరి అంజయ్య, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పూలే కుటుంబాన్ని ఆదర్శంగా తీసు కుని, వారి అడుగుజాడల్లో నడవాలని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షు లు షేక్ అబ్దుల్ అజీజ్ అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే జయంతిని పురస్కరించుకొని నెల్లూ రు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జ్ అబ్దుల్ అజీజ్ మంగళవారం నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మీడియా తో మాట్లాడుతూ మహాత్మా అన్న బిరుదు జ్యోతిరావు పూలే కి 125 సంవత్సరాలు ముందే ఇచ్చారని తెలిపారు. మనం మన భార్య, బిడ్డలు కుటుంబం, ఆస్తులు అంతవరకే ఆలోచనలను పరిమితం చేసుకున్నామని, మహాత్ములందరూ వారి కుటుంబంతో పాటు సమాజం కోసం నిస్వార్ధంగా పనిచేసినందువల్లే మహాత్ములయ్యారని అన్నారు. వీరి జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పీ ఎల్ రావు, కొండూరు పాల్సెట్టి, కొమరి విజయ, మామిడాల మధు, పిట్టీ సత్య నాగేశ్వర రావు, సురేంద్ర బాబు, నన్నే సాహెబ్, రాజా నాయుడు, గంగాధర్, బాబు గౌడ్, రమేష్, నాసిన శ్రీను, సివాచారి, సుబహాన్, ఉప్పు భాస్కర్, నారా శ్రీనివాసులు, ప్రమీల, ఖజానా బ్రహ్మయ్య పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించే వరకు పోరాటం

విశాలాంధ్ర- ముత్తుకూరు: విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ టిడిపి పిలుపుమేరకు ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం జరిగింది. ముత్తుకూరు మం డల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్ లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో, 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 17 వేల కోట్ల భారం మోపారని, పేద, మధ్యతరగతి ప్రజలపై ట్రూ అప్ చార్జీల బాదుడు దారుణంగా ఉందని విమర్శించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటులో భారీ స్కాం జరుగుతోందని, మహారాష్ట్రలో ఒక్కోమీటర్ కు 18,000 ఖర్చు చేస్తుంటే, ఆంధ్రప్రదేశ్లో 30 వేల రూపాయలకు పైగా కేటాయించారని, ఇదంతా కమిషన్ల కోసమేనని అన్నారు. విద్యుత్ కొనుగోలు, పరికరాల కొనుగోళ్లలో తాడేపల్లి ప్యాలెస్ కు జోరుగా కమిషన్లు వెళుతున్నాయన్నారు. టీడీపీ ప్రభుత్వంలో చార్జీలు పెంచలేదని, ఇళ్లు, పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా చేశారని గుర్తుచేశారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉందని, వైసీపీ ప్రభుత్వంలో ఒక్క యూనిట్ కూడా విద్యుత్ ఉత్పత్తి చేయలేక పోయారన్నారు. జగన్ రెడ్డి హయాంలో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటించడం సిగ్గుచేటని, చేతగాని పరిపాలన వల్ల ప్రజలంతా ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మార్కెట్లో యూనిట్ విద్యుత్ 4.75 రూపాయలకు దొరుకుతుంటే, మన రాష్ట్రంలో మాత్రం 8.77 రూపాయలు పెట్టి కొంటున్నారని ఆరోపించారు. 60 వేల రూపాయలకు దొరికే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను, లక్ష 30 వేలకు కొనాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ నేతలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రావు, విజయ్ కుమార్ రెడ్డి, అలిముత్తు, మోహన్ రావు, పల్లాల కృష్ణయ్య, దండు సీనయ్య, నన్ను దీనయ్య, ముసునూరు రామ్మోహన్ రెడ్డి, అక్కయ్య గారు ఏడుకొండలు పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశానికి
దరఖాస్తు చేసుకోవాలి: ప్రిన్సిపాల్

విశాలాంధ్ర-అనుముసముద్రంపేట: ఏఎస్ పేట మండల కేంద్రంలోని గండు వారి పల్లె సమీపంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశం కోసం ఈనెల 20వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మమ్మ ఒక ప్రకటనలో కోరారు. 6వ తరగతిలో 40 మంది విద్యార్థులు, ఇంటర్ బైపీసి గ్రూప్ లో 40 మంది విద్యార్థులు, చేరేందుకు అవకాశం ఉంద న్నారు. ఈ నెల 20 వ తేది లోపు ఆన్లైన్ లో గానీ, నేరుగా తమ విద్యా లయంలో గాని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసే సమయంలో విద్యార్థి ఆధార్ కార్డు వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, ఫోటోలు , కుల ఆదాయ సర్టిఫికెట్లు జతపరిచి దరఖాస్తు తీసుకురావాలని కోరారు. తమ విద్యాలయంలో ప్రభుత్వం వసతితో పాటు మంచి విద్యా బోధన, భోజన సౌకర్యం, పుస్తకాలు, దుస్తులు, ఉచితంగా అందజేస్తుం దని తెలిపారు. మంచి విద్యాబోధన కోసం విద్యార్థుల తల్లిదండ్రులు తమ పాఠశాలలో చేర్పించాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలు కోసం 8500480455 నెంబర్ ని సంప్రదించాలని కోరారు.

పూలే అందరికీ ఆదర్శం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సామాజిక తత్త్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అందరికి ఆదర్శమని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాల యంలో ఆత్మకూరు ఆర్డీఓ ఎస్ కరుణకుమారి, ఇతర ప్రజాప్రతినిధులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆ రోజుల్లోనే విద్య కోసం జ్యోతిరావుపూలే విశేష కృషి చేశారని, స్త్రీ విద్యను ప్రోత్సహించేందుకు తన భార్యను పాఠశాలకు పంపి ఉన్నత చదువులు చదివించారని పేర్కొన్నారు.గాంధీజీ కంటే ముందుగానే మహాత్మా అని అందరిచే నీరాజనాలు అందుకున్న గొప్ప వ్యక్తి జ్యోతిరావుపూలే జీవితం అందరికి ఆదర్శమని పేర్కొన్నారు.

బీసీలందరూ
ఐకమత్యంగా ఉద్యమించాలి

విశాలలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నెల్లూరు టౌన్ హాల్ రీడింగ్ రూమ్ లో బిసి సంఘ నాయకుల సమావేశం జరి గింది. ఈ సమావేశంలో పాల్గొన్న బీసీ కుల పెద్దలు నెల్లూరు జిల్లాలో బీసీలకు సంబంధించి చాలా సమస్యలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం నుండి సాధించుకోవాలంటే బీసీలందరూ ఐకమత్యంగా ఉద్యమించాలని సూచనలు చేశారు. జిల్లాలో ఉండే బీసీ భవన్ ను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని, బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం బీసీ జనగణన చేపట్టాలని పెద్దలు తీర్మానించారు. బీసీలకు సంబంధించిన పై పనులు సాధించుకొనుటకు బీసీ ఐక్య కార్యాచరణ కమిటీని ఎన్నుకొని క్షేత్రస్థాయిలో బీసీల అందరిని కలుపుకొని బీసీ హక్కుల సాధించాలని బీసీ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ సభ్యులు బూదాటి రాధాకృష్ణయ్య, కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, బీసీ జేఏసీ మాజీ అధ్యక్షులు జనార్దన్ రాజు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సమాధి శ్రీనివాసులు వాల్మీకి సంఘ నాయకులు వెంకటేశ్వర్లు, చేనేత ఐక్యవేదిక నాయకులు బాలాజీ, బుధవరపు ఆశ, సురేష్, వడ్డెర సంఘం నాయకులు బండి ప్రసాదు, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు గంధం అంకయ్య, రజక సంఘ నాయకులు ఇంజమూర్, మస్తాన్ బాబు, న్యాయవాది ప్రముఖులు నక్క శీనయ్య, కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు ప్రముఖుల ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఉదయం నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో గల మహాత్మా జ్యోతి బాపూలే విగ్రహానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, మాజీ మంత్రి నెల్లూరు నగర శాసన సభ్యులు డాక్టరు అనీల్ కుమార్, జిల్లా అధికారులు, వివిధ బి.సి సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సంఘ సంస్కర్తగా, సమ సమాజ స్థాప న కు మహాత్మా జ్యోతి బాపూలే చేసిన కృషిని ఈ సందర్భంగా వారు కొనియాడారు.

54వ డివిజన్ లో జగనన్నే మా భవిష్యత్తు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని 54వ డివిజన్ లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆలీ నగర్, జనార్ధన్ రెడ్డి కాలనీ, తదితర ప్రాంతాలలో గడప గడపకు మన ప్రభుత్వం101వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, స్థానిక సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. నగర నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ కార్పొరేట ర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్రతి గడపకు వెళ్తూ వారితో మమేకమయ్యే కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ సఫియా బేగం, నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు షేక్ జమీర్, వైసిపి నాయకులు పా ల్గొన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయాలు నెరవేరుస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని మినీ బైపాస్‌లో వున్న జ్యోతీరావు పూలే విగ్రహానికి నగర శాసనసభ్యులు పి.అనీల్ కుమార్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనీల్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారన్నారు. బడుగు, బలహీన వర్గాలు అన్నీ రంగాలలో ముందుకు రావాలని, అందరూ బాగా చదువుకొని మంచిస్థాయికి ఎదగాలని జ్యోతిరావుపూలే ఆలోచన చేశారో ఆ దిశగా ఆయన ఆశయాలను, ఆయన కన్న కలలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అందరికన్నా మిన్నగా రాజకీయాలలో బి.సిలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 50 శాతం పైచిలుకు అన్నీరంగాల్లో వుండాలనే ఆలోచనతో వారికి పెద్ద పీట వేశారన్నారు. రాజ్యసభ సభ్యులు, మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు ఇలా అన్నీ రంగాల్లో వారిని ముందుంచా రన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండి. ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు కర్తం ప్రతాపడ్డి, వేలూరు మేష్, కిన్నెర ప్రేమకుమార్, పోట్లూరి రామకృష్ణ ఆచారి, వైసిపి నాయకులు గణేశం వెంకటేశ్వర్లురెడ్డి, నేతాజీ సుబ్బారెడ్డి, కొండూరు అనీల్ బాబు పాల్గొన్నారు.

కొండసముద్రంలో
'మా నమ్మకం నువ్వే జగన్..'

విశాలాంధ్ర -వలేటివారి పా లెం: మండలంలోని కొండ సముద్రం గ్రామంలో ఐదవ రోజు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం లో భాగం గా కొండసముద్రం సర్పంచ్ మన్నం వెంగమ్మ వైసీపీ నాయకులు మన్నం వెంకట రమేష్ ఉప సర్పంచ్ కొల్లి వెంకట నరసింహం, గృహ సారధులు, కన్వీనర్లు, గ్రామ నాయకులు, వలం టీర్లు తదితరులు ఇంటింటికి వెళ్ళి మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను పంపిణీ చేసి ఇంటింటికి వెళ్ళి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపె ట్టిన పథకాలు గురించి వివరిం చి, ఇంటియజమాని కోరిక మేరకు జగనన్న మొబైల్ స్టిక్కర్స్, డోర్ స్టికర్స్ ను అంటించి 829 6082960 అనే నెంబర్ కి మిస్ డ్ కాల్ చేయించారు. ఈ కార్యక్రమం లో మండల, గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గ్రామాల్లోకి తీసుకు వెళ్లాలి..
కర్ణాటకలో కాంగ్రెస్ విజయం ఖాయం: మస్తాన్ వలి

విశాలాంధ్ర -ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గంలో గ్రామస్థాయిలోకి కాంగ్రెస్ పార్టీని తీసుకురావాల్సిన అవసరం వచ్చిందని, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలవబోతుందని రాష్ట్ర పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు మాజీ శాసన సభ్యులు మస్తాన్ వలి అన్నారు. స్థానిక ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో మంగళవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ దుద్దుకూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ విస్తరణ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన పిసిసి రాష్ట్ర ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం నుంచి 80 శాతం వరకు బతుకుదెరువు కోసం వలసలు వెళ్తున్నారని ఈ ప్రాంతం ఇంతలా వెనుకబడిన దానికి కారణం నాయకుల వైఫల్యం అని ఆయన అన్నారు. కాస్త కూస్తో ఈ ప్రాంతానికి న్యాయం జరిగింది అంటే అది కాంగ్రెస్ చేసిందేనని అందరూ గుర్తుంచుకోవాలని సూచించారు. సామాన్యుడు బ్యాంకు మెట్లు తొక్కగలిగి బ్యాంకులో రుణాలు తీసుకునే స్థాయికి ఎదగడం ఇందిరా గాంధీ ప్రవేశపెట్టిన సంస్కరణ లేనని ఈ దేశం కాంగ్రెస్ ఎంతో చేసిందని అలాంటి కాంగ్రెస్‌ని కూడగట్టే ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్రాల్లో దుర్మార్గపు దగాకోరు పరిపాలన సాగుతుందని కేంద్ర ప్రభుత్వం చేసే అన్యాయాలను దుర్మార్గాలను ప్రశ్నించేవారు ఎవ్వరు లేరని ఒక రాహుల్ గాంధీ తన పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే ఎప్పుడో పెట్టి విత్ డ్రా చేసుకున్న కేసును తిరగదోడి అతనికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించడం, పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం ఉద్దేశపూర్వకంగా జరిగింది తప్ప మరొకటి కాదని చిన్న పిల్లవాడికి కూడా తెలుసు అని అన్నారు. దొంగలను దొంగలు అనక మరి ఏమంటారు అని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రస్తుతం 500 రూపాయలకే గ్యాస్ ఇస్తున్నారని మిగతా రాష్ట్రాలలో 1100 రూపాయలు పెట్టి కొనుక్కునే పరిస్థితి ఉందని ప్రజలకు ప్రతి ఒక్కదానిపై అధిక పన్నులు విధించి మోయలేని భారాలను ప్రజ లపై మోపుతూ నిలువునా దోపిడీ చేసి బినామీలకు కట్టబెడు తున్నారని కేంద్ర ప్రభుత్వం పై దుయ్య బట్టారు. ప్రజల్లో ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు ఇందిరమ్మ ఎన్నో రుణాలు మంజూరు చేసిందని పేదల రుణాలు ఎన్నో రద్దు చేసిందని ప్రస్తుతం రైతు వాడే పరికరాలపై జీఎస్టీ లో అధిక శాతం విధిస్తూ సంపన్నులు తీసుకున్న రుణాలు మాఫీ చేస్తూ దేశాన్ని దివాలా తీస్తున్నారని ఈ పరిస్థితి ప్రజలందరూ గుర్తించాలని ఆయన అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం రాజకీ యంగా చైతన్యవంతమైన నియోజకవర్గం అని ఇక్కడ ప్రజలు ఆలోచించి ఓటు వేస్తారనిఅన్నారు. జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత రాజకీయ నాయకులైన మేకపాటి రాజమోహన్ రెడ్డి మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి రాజకీయాల్లోకి వచ్చి బలపడిన వారేనని ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్‌కి వచ్చి ఆ పార్టీ రుణం తీర్చుకోవలసిన సమయం ఆసన్నమైందని ఈ విషయంలో తాను ప్రాధేయపడుతున్నానన్నారు. రాహుల్ గాంధీని ఇల్లు ఖాళీ చేయమని కేంద్ర ప్రభుత్వం నోటీసులు పంపిస్తే భారతదేశంలో ఉన్న ప్రజాస్వామ్యవాదులు పౌరులు మా ఇల్లు నీకు ఇస్తాను అంటూ నినాదాలు ఇవ్వడం ఈ దేశంలో జరుగుతున్న మార్పుకు కాంగ్రెస్‌కి పెరుగుతున్న మద్దతుకు సంకేతం అని అన్నారు.. రాబోయే రోజుల్లో మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాకపోతే ఈ రాష్ట్ర పరిస్థితి చెప్పలేనంత గా దిగజారి పోతుందని విజ్ఞతగా ఆలోచించి ప్రజలు మద్దతుగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నం లతా రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ పరకాల రంగస్వామి, స్టేట్ జనరల్ యూత్ కోఆర్డినేటర్ గణేష్ బాబు, జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్ కొండా అనిల్ కుమార్,షేక్ కరీం, మాజీ ఎంపీపీ సత్తెనపల్లి బాలయ్య, మండల అధ్యక్షులు చంద్రమౌలేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడి

విశాలాంధ్ర -మనుబోలు: విద్యుత్ చార్జీలు పెంచినందుకు నిరసనగా మనుబోలు సబ్ స్టేషన్ మనుబోలు టిడిపి నాయకులు మంగళవారం ముట్టడించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సర్వేపల్లి ఇంచార్జ్ మాజీ మంత్రి సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఈ నిరసన చేపట్టామన్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏడుసార్లు కరెంటు చార్జీలు పెంచిందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలపై 17 వేల కోట్లు భారం మోపిన ఘనత వైసిపికి దక్కుతుందన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెద్ద స్కామ్ అని విమర్శించారు. రైతు విభాగం నాయకుడు రాయపాటి కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు రూపాయల 75 పైసలకే కరెంటు దొరుకుతున్న ఎనిమిది రూపాయలు పెట్టి కరెంటు కొని వేలకోట్లు సంపాదించేందుకు వైసిపి ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు. రాష్ట్రంలో కరెంట్ కి ఎలాంటి డోకా లేదని బయట నుంచి కొనాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఒక్క విద్యుత్ రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో వైసిపి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఫీజు రియంబర్స్మెంట్ ఇంత వర కు చెల్లించకుండా విద్యార్థులు వీధిన పడే పరిస్థితి నెలకొందని విమర్శలు గుప్పించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ,అదేవిధంగా వైసీపీకి బుద్ధి చెప్పడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. జిల్లాలో సోమిరెడ్డిని మంత్రిగా చూడబోతున్నామని జోస్యంచెప్పారు . అనంతరం ఏఈ రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో మధునాయుడు, వద్దినేని మస్తాన్ నాయుడు, చల్లగిరి చిట్టిబాబు , పచ్చిపాల రామిరెడ్డి వేడిచర్ల వెంకటరమణారెడ్డి, శివుడు రాజా గౌడ్ ,సానె వెంకట రమణయ్య, చింతల వెంకటేశ్వర్లు, చల్లగిరి ప్రసాద్ ,యూనాది నాయుడు, కాకర్ల నారాయణ ,మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.